
# నమ్మకం




జి. అమ్మణ్ణి

"ఒరే మాలిగా చెప్పినవన్నీ గుర్తున్నాయా?" మరోసారి సర్పంచ్ ప్రశ్నకు గుర్తున్నాయన్నట్లు తలూపి చొక్కా గుండీలు పెట్టుకుంటూ బైటికి నడిచాడు మాలి ఉరఫ్ మాల్యాద్రి.

మాలి మూడేళ్ళ క్రితం రామరాజు గారింట్లో పాలేరుగా చేరాడు. అప్పుడు రామరాజు మంచితనం,మానవత్వాలకు మైలు రాయిలా వున్న ఒక మోస్తరు రైతు. ఎవరికి ఎలాంటి కష్టమొచ్చినా తనదిగా భావించి ఆదుకునేవాడు. అలాంటి మంచి వ్యక్తి తమ గ్రామానికి సర్పంచ్ అయితే ఊరికి కొంతలోకొంతయినా మేలు చేస్తాడనే నమ్మకంతో...మంచి మెజార్టీతో గెలిపించారు గ్రామస్తులు.

గ్రామస్తుల నమ్మకం వమ్ము కాలేదు.

జరిగిన ఏడాది కాలంలో గ్రామంలో పలు మార్పులు చోటు చేసుకున్నాయి. ఒకటికి పదిసార్లు ఆఫీసుల చుట్టూ తిరిగి తన గ్రామానికి కావలసిన సదుపాయాలు సమకూర్చాడు. అయితే...అతని వద్దకు చేరిన డబ్బు, అధికారం అతనిలోని మరో కొత్త రామరాజును వెలికితీశాయి.

సాయంత్రం ప్రయాణీకుల విశ్రాంతి గృహం ప్రారంభోత్సవం. అది కాస్తా పెద్ద నాయకుల చేతుల మీదుగా జరిపిస్తే...వూళ్ళో ఇంకాస్త పలుకుబడి పెంచుకోవచ్చని రామరాజు తపన.

ఎలాగైతేనేం...చుట్టు తిరిగి రోడ్డు, భవనాల శాఖామంత్రిగా ఈ మధ్యనే పదవీ, బాధ్యతలు చేపట్టిన మంత్రి చంద్రశేఖరం గారిని వప్పించాడు. తనూ అలాంటి ప్రారంభోత్సవాలు చేసి తన జిల్లాలో ప్రజల నాయకుడిగా మంచి పేరు తెచ్చుకోవాలని వున్నా మొదటి పిలుపుకే వప్పుకుంటే తన యిమేజ్ దెబ్బ తింటుందని పదిసార్లు తిప్పుకున్నాక..."ఏదో మీ మాట కాదనలేక...మీకు నాపైగల అభిమానం కొద్దీ వప్పుకుంటున్నానంటూ" చివరికి సరేనన్నాడు.

సాయంకాలం నాలుగ్గంటలకే స్టేజీ, షామియానాలు, డెకరేషన్ ఏర్పాట్లు పూర్తయ్యాయి. సర్పంచ్ గారింట్లో మంత్రి గారికి, మరికొంతమంది ముఖ్య అతిథులకు డిన్నర్ ఏర్పాట్లు యమ ఘనంగా జరుగుతున్నాయి.

అనుకున్నది అనుకున్నట్లు జరుగుతున్నా రామరాజు మాత్రం గుండెలు చిక్కబట్టుకొని అటూ ఇటూ తిరుగుతూ పనులు పురమాయిస్తూ...మరోవైపు రాఘవయ్యను గమనిస్తున్నాడు. అతని మనసంతా ఏదోలా అయిపోయింది. అందుక్కారణం తాను చేస్తున్న మొట్టమొదటి మోసం...అతని అంతరాత్మ అది తప్పని హెచ్చరిస్తూనే వుంది. అంతా జరిగాక రాఘవయ్య గొడవ చేస్తే...వూరి జనంలోనే గాక మంత్రిగారి ముందు జరిగే అవమానం తలుచుకుంటే గుండెల్లో గుబులుగానే వుంది. ఎందుకయినా మంచిదని మాలిని సాయంత్రం 5 గంటల బస్సుకు రమ్మని చెప్పి పంపాడు. అయినా బస్సు వచ్చే వేళకి రాఘవయ్యను "ఇంటి దగ్గర

ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయో_లేదో చూసి రమ్మని" పంపి...అతనటు వెళ్ళగానే హాయిగా వూపిరి పీల్చుకున్నాడు రామరాజు.

-అప్పుడే వచ్చి ఆగిన బస్సులోంచి మాలి పూలమాలలు, స్వీట్స్, హాట్స్ యింకా ప్రారంభకుల, ముఖ్య అతిథుల పేర్లు చెక్కబడిన పాలిష్ రాయిని దింపిస్తున్నాడు.

బస్సు కదిలి వెళ్ళిపోయింది.

మరో గంటలో జరగబోవు ప్రారంభోత్సవానికి అప్పుడే దించిన పాలిష్ రాయిని మరో యిద్దరు గ్రామస్తులు పట్టుకొని ప్రయాణికుల వసతి గృహం వద్దకు చేర్చారు. దాని కోసమే ఎదురు చూస్తున్న తాపీ మేస్త్రీ వెంటనే దానిని గోడకు అంటించే పనిలో బిజీ అయ్యాడు. (అన్ని పనులు దగ్గరుండి ఎంతో ముందుగా చేయించిన సర్పంచ్ పాలిష్ రాయి మాత్రం టౌనులో రెడీగా వుందని తెలిసీ...చివరి నిమిషం వరకూ తెప్పించక పోవడానికి కారణమేమిటో చివరి నిమిషం వరకూ ఎవరికీ అంతు చిక్కలేదు.)

అప్పుడే అక్కడికొచ్చిన రాఘవయ్య ఆత్రంగా దాని వద్దకు చేరి..తను చిన్నప్పుడెప్పుడో నేర్చుకున్న నాలుగు అక్షరాల్ని గుర్తు చేసుకొని...పాలిష్ రాయిపై చెక్కి వున్న అక్షరం, అక్షరం కూడబలుక్కుని చదివి కొయ్యబారిపోయాడు. తాను అనుకున్నదీ...ఎదురు చూసిందీ ఒక్క అక్షరం అందులో లేకపోవడంతో...కత్తి వేటుకు నెత్తురు చుక్క లేనట్లు పాలిపోయిన ముఖంతో ఆ రాయిని అలాగే చూస్తుండిపోయాడు. అతనిలోని ఆనందమంతా ఎప్పుడో ఆవిరైపోయింది. అయినా ఏదో ఆశ.

అది సర్పంచ్ మీద అతనికున్న నమ్మకం.

రాఘవయ్య ఇక ఆగలేకపోయాడు.

"బాబుగారూ! సచ్చిపోయిన మా అయ్య గేపకార్థం ఇది కట్టిస్తిని. పెద్ద రాయి మీన మాయయ్య పేరు ఏపిత్తానని సెప్పి...యిదేందైగోరూ...?" యింకా ఏదోదో అడగాలనుకున్నా...అతని అమాయకత్వం అంతకంటే మరేం అడగలేకపోయింది.

రామరాజు అది వూహించిందే అయినా మనసులో ఏదో అలజడి. అంతలోనే తన మనసుకు సర్దిచెప్పుకొని "చూడు రాఘవా! నేను మాత్రం మనిషిని కానా? నీ బాధ నాకు తెల్సయ్యా! కానీ ఏం చేస్తాం చెప్పు...పాలిష్ రాయి మీద తన పేరు చెక్కిస్తే గాని మంత్రిగారు రానన్నారు. అయినా పేరు రాయకపోతేనేం..మనం కట్టించిన వసతి గృహాన్ని మంత్రిగారొచ్చి ప్రారంభిస్తున్నారంటే మనకెంత గర్వకారణం. ఇది కట్టించింది రాఘవయ్యని అంతపెద్ద మంత్రిగారు నిన్ను పొగుడుతుంటే...అది చాలదూ" సర్పంచ్ గారి చివరి మాటతో మెత్తబడ్డాడు రాఘవయ్య.



### తెలివి తేటలు

కరీనాకపూర్‌కు బతకనేర్చిన తెలివితేటలు పుష్కలంగా ఉన్నాయనే విషయం మరొకసారి ఆమె తన మాటల ద్వారా ఋజువు చేసింది. 'నేనెప్పుడూ అంగప్రదర్శన చెయ్యలేదంటూ' స్టేట్‌మెంట్స్ ఇచ్చేస్తోంది. 'అశోకా' సినిమా చూసిన వారెవ్వరూ ఈ నిజాన్ని ఒప్పుకోవడానికి సిద్ధపడరనే విషయం అందరికీ తెలిసినా కూడా ఏం ఎరగనట్లు ఇలా మాట్లాడ్డం కరీనాకే చెల్లిందని బాలీవుడ్ జనాలు అందరూ ముక్కున వేలేసుకుంటున్నారు.

మారుమాట్లాడక వెళ్తున్న రాఘవయ్య వంక విజయగర్వంతో చూస్తుండిపోయాడు సర్పంచ్ రామరాజు.

* * *

మంత్రి చంద్రశేఖరం కార్లోంచి దిగుతూనే నమస్కార బాణం వదిలాడు జనాల మీదకి. అదే రాజకీయ నాయకులు ప్రజల మీదకు విసిరే పాశుపతాస్త్రమని తెలీని గ్రామస్తుల వుత్సాహమంతా జేజేల రూపంలో ఆ ప్రాంగణం మార్మోగిపోయింది. మంత్రి పూలమాలలతో నిండిపోయాడు. మంత్రికి యిరువైపులా వస్తాదుల్లాంటి ఇద్దరు బాడీగార్డులు దారి చూపుతుండగా వసతి గృహానికి రిబ్బన్ కట్ చేసి వేదికనలంకరించారు మంత్రి చంద్రశేఖరం మరియు వచ్చిన ప్రముఖులు. సర్పంచ్ రామరాజు మైక్ అందుకొని మంత్రి గారిని మిగిలిన అతిథుల్ని పేరుపేరునా పరిచయం చేసి...ముందుగా మంత్రిగారు ప్రసంగించాలని కోరుతూ తన సీట్లో కూర్చున్నాడు.

చిరునవ్వుతో లేచి నిల్చున్నారు మంత్రి చంద్రశేఖరం.

అంతే...మరోసారి చప్పట్లతో నిండిపోయిందా ప్రదేశం. ఒక మూలగా నిలబడున్న రాఘవయ్య గుండె అంతకంటే వేగంగా కొట్టుకుంటోంది. తన గురించి మంత్రిగారి నోటి వెంట వినాలని అతని మనసు తహతహలాడుతోంది.

"ప్రియమైన సోదర సోదరీ మణులారా! ఈ రోజు మనమిలా కలుసుకోవడం నాకెంతో ఆనందంగా వుంది. కొన్ని క్షణాల క్రితం వరకూ ఈ మారుమూల గ్రామానికి ఎందుకొచ్చానా అని బాధపడ్డాను.కానీ మీ గ్రామాన్ని, మీ అభిమానం చూశాక మిమ్మల్ని అర్థం చేసుకోలేక పోయిన నన్ను క్షమించగలరని వేడుకుంటున్నాను" మరోసారి చేతులెత్తి సభకు నమస్కరించాడు. యింకేముంది...ప్రజల చేతులు పది నిమిషాలు ఆగకుండా పని చేస్తూనే వున్నాయి.

మంత్రి రెండు చేతులెత్తి ఆపమన్నట్లు సైగ చేస్తూ..."ముఖ్యంగా నే చెప్పేదేంటంటే..మన రామరాజు లాంటి మంచి మనసున్న మనిషి సర్పంచ్‌గా వున్న మీ గ్రామం నిజంగా రామరాజ్యం. ప్రతి ఒక్కరూ రామరాజులా మంజూరైన నిధుల్ని దుర్వినియోగం చేయక...వెంటనే పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేయగలిగితే యిటు ప్రజలకూ, అటు ప్రభుత్వానికీ సేవ చేసిన వారౌతారు" టేబుల్ పైనున్న గ్లాసందుకొని గొంతులో నీళ్ళు పోసుకొని తిరిగి చెప్పసాగాడు.

"రామరాజులాంటి మంచి వ్యక్తి మీకు సర్పంచ్ కావడం నిజంగా మీ అదృష్టం. అఫ్‌కోర్స్ ఆయన్ని మీరే గెలిపించారనుకోండి. అది వేరే విషయం" ఇలా మంత్రిగారి వుపన్యాసం గండిపడిన ప్రవాహంలా రామరాజును మహాత్ముడు, దేవుడు,నిస్వార్థపరుడు, ప్రజల సేవకు తన జీవితాన్నే అంకితమిచ్చిన నిజమైన ప్రజల నాయకుడంటూ సాగిపోతూనే వుంది.

రాఘవయ్యకు పరిస్థితి అర్థంగావడానికి చాలా సేపే పట్టింది. అతని నరనరాన రామరాజుపై అసహ్యం...అక్కడకక్కడే నరికి పోగులు పెట్టాలన్నంత కసి, మరొక్క క్షణం జరిగివుంటే..ఏం జరిగేదో...మొదటి నుంచీ అంతా గమనిస్తున్న మాల్యాద్రి కాస్త ఓపిక పట్టమని అనేక విధాల సర్ది చెప్పాడు.

కానీ...మరోవైపు తన యజమానికి, రాఘవయ్యకు జరిగిన సంభాషణ...వారి మధ్య కుదిరిన ఒప్పందం తెలిసిన ఏకైక వ్యక్తి మాల్యాద్రి. వాడు తన మనిషేనని రామరాజు ధీమా. ఆ రోజు జరిగిన సంఘటన మాల్యాద్రి కళ్ళ ముందు మెదిలింది.

* * *

ఒరే రాఘవా! ఎన్ని చెప్పినా నీ పద్ధతి మార్చుకోవు కదా! సరే...ఒక పనిచెయ్. ఆ పనేదో దగ్గరుండి నువ్వే చూసుకో...ఏదైనా తెలీకపోతే నన్ను కలువ్" రామరాజు మాటలకు సంతోషంగా

**(18వ పేజీ చూడండి)**

తలూపాడు రాఘవయ్య.

అయితే ఒక్క విషయం. అది నీ కన్న తండ్రి జ్ఞాపకార్థమని ఎవరితో చెప్పమాక. ఒకవేళ చెప్పావే అనుకో-ప్రత్యర్థులున్నారే...అదేరా ఆ రామ్మూర్తిగాడికి తెలిసిందంటే..."ఆఫ్ట్రాల్ రాఘవయ్య బస్సు షెల్టర్ కట్టిస్తే మన పరువేంగాను" అంటూ రచ్చ చేస్తాడు. పది మందిని పోగు చేసి నానా అల్లరి చేయిస్తాడు. దాంతో పనీ ఆగిపోతుంది. మనం పెట్టిన ఖర్చు బూడిదలో పోసిన పన్నీరు సామెత అవుతుంది." యిలాంటి రాజకీయ ఛమక్‌లు నీకర్థంగావులే అన్నట్లు చూశాడు.

పూర్తిగా డీలా పడిపోయాడు రాఘవయ్య. అతని వుత్సాహమంతా నీరుగారిపోయింది. "మరి మన పని జరిగే వీలే లేదంటారా?"

"అదే చెప్పబోతున్నా...బస్సు షెల్టర్‌కు ప్రభుత్వం విధులు మంజూరు చేసిందని చెప్పి...పని మొదలు పెడదాం. పని పూర్తయ్యాక అందమైన పాలరాయిపై అది నీ తండ్రి జ్ఞాపకార్థమని రాయించి, ఏ రాజకీయ నాయకుడినో ఆహ్వానించి ప్రారంభోత్సవం జరిపిద్దాం. దాంతో అటు మంత్రి గారికి, ఇటు గ్రామస్తులకు నువ్వంటే ఒక మంచి అభిప్రాయం అదే వస్తుంది. ఒక మంచి పని చేశానన్న తృప్తి నాకుంటుంది. ఏమంటావ్?" యింతకంటే మరోమార్గం లేదన్నట్లు ముగించాడు.

ఎన్ని విధాల ఆలోచించినా సర్పంచ్‌గారు చెప్పింది సబబుగానే అనిపించడంతో మారు మాట్లాడకుండా పని మొదలు పెట్టి అతి త్వరలోనే పూర్తి చేశాడు. కాయకష్టం చేసి కూడబెట్టిన సొమ్ముతో గ్రామానికొక మంచి పని చేయాలనుకున్న రాఘవయ్య కేవలం బస్సు షెల్టర్ పని దగ్గరుండి జరిపిస్తున్నాడనే గ్రామస్తులకు తెలుసు.

రామరాజుగారు దగ్గరుండి ఆ పనిని

## నమ్మకం
## (5వ పేజీ తరువాయి)

చూడమని తనకి అప్పజెప్పాడని...అందుకే ఆ పనిని చేయిస్తున్నాని తన నోటితోనే అందరికీ చెప్పాడు. ఇప్పుడు ఆ నోటితో మరుగున పడిపోయిన అసలు నిజం చెప్పినా తనని వింతగా చూస్తారే తప్ప తన మాట నమ్మేదెవరు? ఇక ఒక్క క్షణం అక్కడ వుండలేక యింటి దారి పట్టాడు. మైక్‌లో మంత్రిగారి గొంతు వినిపిస్తూనే వుంది.

* * *

అది జరిగిన ఏడాది కాలంలో రామరాజు, రాఘవయ్యను పలకరించిన సందర్భాలు చాలా తక్కువ. సాధ్యమైనంత వరకూ రాఘవయ్యను తప్పుకొని తిరిగేవాడు. ఒకవేళ తప్పనిసరై ఎదురుపడినా ముభావంగా నాలుగు మాటలు మాట్లాడి వెళ్ళిపోయేవాడు. ఆ రోజు అంత జరిగినా రాఘవయ్య యిదేమని ప్రశ్నించకపోవటంతో-మరోసారి రామరాజు చూపు రాఘవయ్య మీద పడింది. స్వయంగా తనే రాఘవయ్యను కలవడానికి బయల్దేరాడు.

* * *

అప్పుడు సమయం రాత్రి ఏడు గంటలు.

పొలం నుంచి అప్పుడే వచ్చిన రాఘవయ్య కాళ్ళూ, చేతులు కడుక్కొని...ఆరు బయట నులక మంచం వాల్చుకొని నడుం వాల్చి...కండువాను తలగడగా పెట్టుకొని ఆకాశంలోకి చూస్తుండిపోయాడు. భార్య వసంతమ్మ, పిల్లలు అదేదో సీరియల్ వస్తుందని పక్కింట్లో టీవీ చూడ్డానికని వెళ్ళారు. వయసొచ్చిన పిల్లలు టీవీకని ఆ ఇంటికీ..ఈ ఇంటికీ వెళ్ళడం తనకిష్టం లేకపోయినా...ఎప్పటికప్పుడు ఒక చిన్న టీవీ కొనలేని తన పరిస్థితులు గుర్తుకొచ్చి బాధపడేవాడు తప్ప వారిని మాత్రం ఏమనేవాడు కాదు.

"రాఘవా!" ఆలోచిస్తున్న రాఘవయ్య ఉలిక్కిపడ్డాడు. ఎదురుగా సర్పంచ్ రామరాజు మంచంలోంచి లేచి నిలబడి రెండు చేతులు కట్టుకొని-

"అయ్యా! తమరిలా...ఈ వేళప్పుడు..."

"ఏం లేదు రాఘవా! నీతో కాస్త మాట్లాడాలని..."

"అయ్యో! తమరింకా నిలబడే వున్నారు" అంటూ యింట్లోంచి వుతికిన దుప్పటి తెచ్చి పరిచి "కూర్చోండి బాబుగారు" అన్నాడు.


మంచంపై కూర్చున్న రామరాజు చెప్పసాగాడు.

"చూడు రాఘవా! నువ్వు నా గురించి ఏమనుకున్నావో...ఏమో! ఆ రోజు మంత్రిగారు మాట్లాడుతుండగా మధ్యలో ఆపడం బాగుండదని అసలు విషయం చెప్పలేక పోయాను. మంత్రిగారి వుపన్యాసం ముగిశాక నిన్ను స్టేజి మీదకు పిలిచి...మంత్రి చేత సన్మానించాలని ఆరాటపడ్డాను. కానీ...ఎక్కడ మంత్రిగారు త్వరగా వెళ్ళాలని తొందర చేయడంతో ఆ పనీ చేయలేకపోయాను. ఆ రోజు నుంచీ మీ తండ్రిగారి పేరు చెక్కి పంపమని ఆర్టిస్ట్‌కు కబురంపిస్తూనే వున్నాను. యిదిగో ఇప్పటికి పూర్తయిందట. అందుకే వచ్చాను..."వింటున్న రాఘవయ్య మధ్యలో కల్పించుకున్నాడు.

"దాన్దేముందిలే బాబుగారు! మీకు తెలియందేముంది? మా అయ్య సుందరయ్య ఎరువులు తీసుకొని తిరిగొస్తూ...వూరికి మైలు దూరంలో బస్సు దిగి...బస్సు వద్దకు నేను వస్తానని ఎదురు చూసి చూసి...నేను పోక...ఒక్క మనిషీ కానరాక...ఎరువుల్ని వూళ్ళోకి చేర్చే దారిలేక...అలాగని వాటిని వదిలి రాలేక...ఆ దగ్గిర దగ్గిర కనీసం నిలబడేందుకు కాసింత నీడలేక...ఆ ఎండలో దప్పికతో నాలుక పిడచగట్టుకుపోయి...గొంతెండిపోయి ప్రాణాలు పోగొట్టుకున్నాడు. ఆ పరిస్థితి మరెవ్వరికీ రాకూడదని వుండేందుకు సత్రాన్ని...దప్పికయితే తాగేందుకు పంపు వేయించినాను. అది నా గొప్పను పదిమంది చెప్పుకోటానికి కాదయ్యా! మా అయ్య ఆత్మతృప్తి కోసం" రాఘవయ్య కళ్ళలోంచి కన్నీళ్ళు జలజలా రాలాయి.

"అది గుర్తుండే రాఘవా! నేనిలా రావడం. మీ తండ్రిగారిలాగా మరెవ్వరూ ప్రాణాలు పోగొట్టుకోకూడదనే ప్రభుత్వంతో పోట్లాడి వూర్లోకి రోడ్డు...అలాగే మంచి నీటి కోసం రెండు కిలోమీటర్లు నడిచి వెళ్ళి పెన్నా నదిలోంచి నీళ్ళు తెచ్చుకునే మన వూరి ఆడవాళ్ళ కోసం వాటర్ ట్యాంక్‌నూ కట్టిద్దామని-అందుకే వాటి పనులు దగ్గరుండి నువ్వే చూసుకోవాలి." కొద్దిసేపాగి మళ్ళీ చెప్పసాగాడు.

"అంతా బాగానే వుంది రాఘవా! నీకు తెలియందేముంది. మన వూరు వూరంతా ఉప్పు



సరే! మంచి పేటికి పంపూ...వాటర్ ట్యాంకుకు అనువైన స్థలం...స్కూలు పక్కనున్న నీది తప్ప మరేదీ లేదంటున్నారు అధికారులు. సరే...రాఘువ మనోడే కదా! నేను మాట్లాడి వప్పిస్తానని చెప్పా. స్థలం దానకర్తగా మీ తండ్రిపేరు ముందుగానే చెక్కించి...శంఖుస్థాపన చేయించేద్దాం! మరి ఆ సమస్య తీరినట్టే...ఆఁ...మనలో మన మాట రేపో, మాపో సిమెంట్ వస్తుంది. నాలుగు బస్తాలు యింటికి చేర్చుకో...''మెల్లగా చెప్పాడు చివరి మాటలను రహస్యంలా.

సరేనన్నట్లు తలూపాడు రాఘవయ్య.

✻ ✻ ✻

"మీరు చెప్పినట్లే బడి దగ్గరున్న నా ఎకరం పొలం గురించి నా భార్యతో మాట్లాడదామని అనుకుంటుండగా పిల్లాడికి జరం వచ్చిందయ్యా! ఎన్ని మాత్రలేసినా మూసిన కన్ను తెరవడం లేదు. చుట్టు పక్కలవాళ్ళు పిల్లాడ్ని పట్నం తీసుకుపొమ్మని చెప్తుండారు. రెండు వేలుంటే సర్దండయ్యా! ఆనక అప్పు తెచ్చి అయినా మీ బాకీ యిచ్చుకుంటాను"తలకు చుట్టుకున్న కండువా తీసి రెండు చేతులూ జోడించాడు రాఘవయ్య.

రాఘవయ్య ఎకరం పొలం దానంగా గుంజుకోబోతున్నాడు. తనిప్పుడు ఆ మాత్రం ఔదార్యం చూపకపోతే బాగుండదని-

"భలే వాడివే! నీకివ్వకపోతే యింకెవరికిస్తానయ్యా!" అంటూ మాలిని పిలిచి రెండు వేలు రాఘవయ్యకు యివ్వమని చెప్పాడు.


"క్షమించడయ్యా! యింట్లో వున్న ఐదు వేలు నిన్ననే మీరు సోమరాజుగారికిమ్మన్నారు. వెంటనే యిచ్చేశాను" మరో మార్గం ఆలోచించమన్నట్లు చూశాడు మాలి వురఫ్ మాల్యాద్రి.

"సరే! టౌనుకెళ్ళి బ్యాంకులో డ్రా చేసుకొని పదివేలు పట్రా" పురమాయించాడు రామరాజు. ఆ మాటలకు రాఘవయ్య- "మీకెందుకు బాబు శ్రమ. పిల్లవాడ్ని తీసుకొని నేనే టౌనుకెళ్ళాలనుకుంటున్నాను. అదేదో బుక్ మీద మీరు సంతకం పెడ్తే, ఎవరు పోయినా డబ్బులిస్తారంట కదా!"

"ఒరే పిచ్చి సన్యాసి...అదేదో బుక్ కాదురా...చెక్‌బుక్. మరీ ఆ మాత్రం తెలీదా?...సరె సరేలే...ముందెళ్ళి బాబును మంచి డాక్టరుకి చూపించు...ఇదిగో రెండువేలడిగావు మళ్ళీ ఏదైనా అవసరం రావచ్చు. మూడు వేలుగా రాయించుకో..."ఖాళీ చెక్ మీద సంతకం చేసి రాఘవయ్య చేతిలో పెట్టాడు.

అపురూపంగా అందుకుని కళ్ళకద్దుకొని...మరోసారి రామరాజుకు నమస్కరించి వెళ్ళిపోయాడు రాఘవయ్య.

నెల రోజుల్లో రాఘవయ్య తన పెద్ద కూతురు పురుటికొచ్చిందనీ...రెండో దానికి పెళ్ళి చూపులనీ



**రూటుమార్చిన ఈశా**

బాలీవుడ్‌లో ఫ్లాప్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్న ఈశా డియోల్ తమిళ చలన చిత్ర రంగంలోకి అడుగుపెట్టే ప్రయత్నంలో ఉంది. హిందీ హీరోయిన్ల పట్ల సౌత్ నిర్మాతలకు ఉన్న క్రేజ్‌తో ఈశా తమిళ చిత్రాల్లో ఛాన్స్ కొట్టేయ్యాలనీ, నగ్మా, జ్యోతిక, సిమ్రాన్‌ల మాదిరిగా తమిళంలో టాప్ హీరోయిన్ అనిపించు కోవాలనే ఆలోచనలో ఉంది.

మరో రెండు ఖాళీ చెక్కుల్ని రామరాజు వద్ద నుంచి అందుకున్నాడు.

అది రాఘవయ్య అమాయకత్వం మీద సర్పంచ్‌కున్న నమ్మకం.

✻ ✻ ✻

"మరో మార్గం సూడండయ్యా!"

"అరె! నిన్ననే కదరా ఆ పొలం మీ తండ్రి పేరు మీద దానమిస్తానని చెప్పావ్.మరి యింతలోనే ఏమైంది?" చిరాకు పడ్డాడు రామరాజు.

"నేనిద్దామనే అనుకున్నానయ్యా! మా ఆడది వప్పుకోడం లేదు"

రామరాజు ఆలోచిస్తుంది అది కాదు. రాఘవయ్య మీదున్న నమ్మకంతో ఆ పొలాన్ని తాను కొన్నానని అధికారులకి తెలియజేశాడు. వూరి మొత్తం మీద అక్కడ తప్ప అన్ని చోట్లా వుప్పు నీరే. వూరి వాళ్ళంతా గ్రామానికి రెండు కిలోమీటర్లు నడచివెళ్ళి...మంచి నీళ్ళు తెచ్చుకోవలసిందే...రెండు నెలల క్రితం స్కూలు పిల్లల కోసం పంపు వేయిస్తే...అక్కడ మంచి నీరు పడింది.స్కూలు కట్టించిన స్థలం కూడారాఘవయ్యదే. వాటికి ట్యాంకు ఎక్కడైనా కట్టించొచ్చు. కానీ...రెండు కిలోమీటర్ల దూరం నుంచి ట్యాంకుకు పైపులు నడపాలి. దానికన్నా రాఘవయ్య పొలాన్నే ఎలాగో కొనక తప్పేటట్టు లేదు.అందుకే నోరు విప్పాడు రామరాజు.

"సరే రాఘవా! నువ్వు మాత్రం ఏం చేస్తావ్? ఆ పొలాన్ని నాకు అమ్ము.ఎంతకిస్తావో చెప్పు. అగ్రిమెంటు రాసిస్తాను. బిల్లు శాంక్షన్ అయ్యాక డబ్బిస్తాను."

"అదికాదు బాబుగారు. అది నేను అమ్మాలనుకుంటున్నాను. ఎందుకంటే...మా చిన్న దానికి పెళ్ళి కుదిరింది. ఎప్పుడు బిల్లు వస్తదో...ఏమో...ఈ మాసంలోనే ముహూర్తం కూడా కుదిరాక...నాకు మరో దారి లేదండయ్యా! దాన్ని ఎవురికైనా డబ్బులికే అమ్మాలనుకున్నానయ్యా. మీరే ఎలాగోలా సర్దుబాటు సేయండి మరి!"

తీవ్రమైన ఆలోచనలో పడ్డాడు రామరాజు. ఐదు నిమిషాలు గడిచాక- "అలాగే రాఘవా. బ్యాంకులో ఏమైనా వుందేమో చూడమని మాలికి చెప్తా. నువ్వు సాయంత్రం కనిపించు."

"సర్పంచ్ గారూ! మీరేమీ అనుకోనంటే చిన్న మాట."

రామరాజు భృకుటి ముడిపడింది. "ఏంట్రా అది?" అతనిలో ఏదో ఆశ.

"మరేమో...మరేమో...బ్యాంకులో డబ్బు లేదయ్యగారూ. అది ఎప్పుడో ఖర్చయిపోయింది" అమాయకంగా చెప్తున్న రాఘవయ్య వంక చిరునవ్వుతో చూశాడు రామరాజు.

అంతలోనే మరో ఆలోచన తనకి తెలీకుండా తన అకౌంట్‌లో డబ్బులు ఖర్చవ్వడమేంటి? "ఒరే మాలిగా!" ఆ అరుపుకు పరుగెత్తుకొచ్చాడు మాల్యాద్రి.

యింతలో రాఘవయ్యే అన్నాడు "ఎందుకండయ్యా అంత కోపం? నేను ఆ రోజు ప్రయాణికుల విశ్రాంతి మందిరం కట్టించేందుకు అయిన ఖర్చు...పనంతా దగ్గరుండి చేయించినందుకు నా రోజు వారి కూలీ...ఆ రోజు నుంచి ఈ రోజు దాకా నా పెట్టుబడికి వడ్డీ అంతా లెక్క కడితే-యింకా మీరే నాకు బాకీ అనుకుంటా."

మతి పోయింది రామరాజుకు.

"నేను...నీకు బాకీ పడ్డానా...? నీకేమైనా పిచ్చెక్కిందా?"రామరాజుకు బీపీ పెరిగిపోతోంది. యింతలో మాల్యాద్రి కల్పించుకొని- "బాకీ మాట తెలీదుగానండి. మొన్న మీరిచ్చిన ఖాళీ చెక్కుల మీద విశ్రాంతి గృహానికి...స్కూలు మరమ్మత్తులకు...ఆ చెరువు పూడిక తీయించినందులకు మంజూరైన మొత్తం క్యాష్‌ను డ్రా చేసుకున్నట్టు గుర్తండి. బ్యాంకులో ప్రస్తుతం మన ఖర్చులకు తప్ప మరేం లేదండి. రాఘవయ్య పొలం కొనాలంటే..."మాల్యాద్రి యింకా చెప్పుకుపోతూనే వున్నాడు.

అప్పటికే రామరాజు మిడి గుడ్లేసుకొని ఎటో చూస్తుండి పోయాడు. పిచ్చిడిలా...

❋